


## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ద్వితీయ స్థానం పొందిన విద్యార్థిని

**మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి8 ప్రభాతవార్త:**
రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో జెడ్పీహెచ్ఎస్ బంజారా నగర్ విద్యార్థిని కల్పన ద్వితీయ స్థానం పొందిందని జల్లా విద్యాధికారి రాధాకిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డిలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గైడ్ టీచర్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో కల్పన సుస్థిర వ్యవసాయం అనే ఉప అంశంలో మల్టీపర్పస్ సోలార్ కిసాన్ రక్షక్ అగ్రికల్చర్ సిస్టం అనే ప్రాజెక్టును రూపొందించి రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో వర్చువల్ పద్ధతిలో పాల్గొనడం జరిగిందని, రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం పొందిన సందర్భంగా కల్పనను, గైడ్ టీచర్‌ను జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ రమేష్‌లు అభినందించారని వారు తెలియజేశారు.

## నవోదయ విద్యాకేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు..

**ప్రభాతవార్త ప్రతినిధి సిద్దిపేట**
జవహర్ నవోదయవిద్యాకేంద్రాల ప్రవేశపరీక్షల విషయంలో ఆయా పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు చేయనున్నట్లు సిద్దిపేట పోలీస్‌కమిషనర్ అనూరాధ ప్రకటించారు. ఈనెల 10న తొమ్మిదవ తరగతి నుండి ఇంటర్‌మీడియట్ ద్వితీయసంవత్సరం పరీక్షలు నిర్వహిస్తున్న నేపద్యంలో ఆయా పరీక్ష కేంద్రాలైన ప్రజ్ఞాపూర్‌లోని సెయింట్‌మేరీస్ విద్యాలయం, గజ్వేల్‌లోని సెయింట్‌జోసఫ్ బాలికల పాఠశాల, సంగాపూర్ తెలంగాణ మోడల్‌స్కూల్, జడ్పీహెచ్ఎస్ పాఠశాల, గవర్నమెంట్ హైస్కూల్, ప్రజ్ఞాపూర్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్, జవహర్‌నవోదర విద్యాకేంద్రాల వద్ద ఈ 144సెక్షన్ అమలు చేస్తున్నట్లు అనూరాధ వివరించారు.

# మాఘ స్నానాలకు ఏడుపాయల ముస్తాబు

## -అమ్మవారి దర్శనానికి లక్ష మంది భక్తులు


జలకళతో ఘనపూర్ ప్రాజెక్టు

**పాపన్నపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**
ఈ నెల 9న మాఘ అమావాస్య జాతర పర్వదినాన్ని పురస్కరించుకుని ఏడుపాయల వనదుర్గా భవాని మాత అమ్మవారి దర్శనానికి సదూర ప్రాంతాల నుంచి లక్ష మంది భక్తులు వచ్చే దర్శించుకునే అవకాశాలు ఉండటంతో ఆలయ కమిటి ఆధ్వర్యంలో తగు ఏర్పాట్లు పూర్తి చేశారు. మాఘ అమావాస్య రోజున ఏడుపాయలలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుంటూ ఉంటారు. మంజీరా నది ఏడుపాయలుగా చీలి ప్రవహిస్తుండటం, మంజీరా పాయల మధ్యలో వనదుర్గా భవాని అమ్మవారు స్వయంభూవుగా కొలువుండటం మూలంగా పు ణ్యస్నానాలు ఆచరిస్తే మోక్షం లభిస్తుందని భక్తుల ప్రగాఢ నమ్మకం, మహారాష్ట్రలోని బాల్ఘాట్ కొండల నుంచి 7వందల కిలో మీటర్ల మేర (అడవులును, చెట్లు, చేమలను తాకుతూ) మంజీరా నది ప్రవహిస్తూ వస్తుండటంతో పుణ్యస్నా నాలతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని భక్తులు నమ్ముతారు. ఆలయానికి చేరుకునే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకునేందుకు తగు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలగౌడ్, ఈఓ మోహన్‌రెడ్డిలు పేర్కొన్నారు. సాన్నాలు ఆచరించేందుకు షవర్లు, బట్టలు మార్చుకునేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. అమ్మవారి దర్శనానికి క్యూలైన్లు, ఆలయ పరిసరాల్లో విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించామన్నారు. వాహనా ల పార్కింగ్ కొరకు ఏర్పాటు చేశారు. నాగసాన్‌పల్లి వైపు నుంచి వచ్చే ప్రయాణీకుల కోసం చెల్మెల కుంట వద్ద, పోతన్‌శెట్టిపల్లి వైపు నుంచి వచ్చే వాహనాలకు రెండో బ్రిడ్జి వైపు పార్కింగ్ కొరకు కేటాయించా మన్నారు. ఆలయ పరిసరాల్లో 2వందల మంది పోలీసు లతో బందోబస్తును ఏర్పాటు చేశారు.


ఆలయానికి వెళ్లేందుకు బారికేడ్లు ఏర్పాటు చేసిన దృశ్యం


వాహనాల పార్కింగ్ కొరకు భూమిని చదును చేసిన దృశ్యం

## జిల్లాలో ముమ్మరంగా కొనసాగుతున్న ఎల్‌పీజీ సర్వే

### -జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, ఫిబ్రవరి8 ప్రభాతవార్త:**
ప్రజా పాలన సందర్భంగా ప్రజలు సమర్పించిన దరఖాస్తుల్లో గ్యాస్ కనెక్షన్‌కు సంబంధించి అసంపూర్తిగా ఉన్న వివరాలను వెంటనే సేకరించి నిర్ధారిత యాప్‌లో పొందు పరచవలసిందిగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా సర్వే బృందాలను ఆదేశించారు. గురువారం జిల్లా అదనపు కలెక్టర్ రమేష్, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తహాశీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, డివిజనల్ పంచాయితీ అధికారులు, మున్సిపల్ కమీషనర్లతో ఏర్పాటు చేసిన టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ భయహస్తం క్రింద ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో ఒకటైన 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించే పథకం త్వరలో అమలు చేయాలని యోచిస్తున్న నేపథ్యంలో ఇటీవల నిర్వహించిన ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించగా సరైన వివరాలు పేర్కొనలేదని గమనించి తిరిగి అట్టి వివరాలు సేకరించవలసిందిగా ఆదేశించిందన్నారు. ప్రధానంగా దరఖాస్తులో గ్యాస్ ఏజెన్సీ పేరు, కన్స్యూమర్ నెంబర్, రేషన్ కార్డు నెంబర్ వంటి వివరాలను ప్రజలు సరిగ్గా పొందుపర్చలేదని అన్నారు. అర్హులైన ఏ ఒక్కరు నష్టపోకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తప్పిదాలను సరిచేయుటకు ప్రత్యేక యాప్‌ను రూపొందించిందని తెలిపారు. తప్పిదాలను సరిచేయుటకు ఏర్పాటు చేసిన గ్రామ, మున్సిపల్ వార్డు స్థాయి బృందాలు తమకు కేటాయించిన ప్రాంతాలను విస్తృతతంగా పర్యటించి వివరాలు సేకరించి ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా యాప్‌లో వివరాలు ఎలా నమోదు చేయాలో అధికారులకు దిశా నిర్ధేశం చేశారు. సర్వే బృందాలు ఈ నెల 10 లోగా తప్పిదాలు నమోదు చేసిన దరఖాస్తుదారులను సంప్రదించి సమగ్ర వివరాలు సేకరించి యాప్‌లో నమోదు చేసేలా పర్యవేక్షించవలసిందిగా ఎంపీడీవోలు, ఎంపీవోలు, మున్సిపల్ కమీషనర్లు, తహాశీల్దార్లకు కలెక్టర్ రాజర్షిషా సూచించారు. ప్రజలు కూడా సర్వే బృంధాలకు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. దరఖాస్తులు సక్రమంగా ఉన్న వాటికి సంబంధించి వాటి ఆమోదం నిమిత్తం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని, సర్వే బృందాలు తమను సంప్రదించలేదని ఇతర దరఖాస్తుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, బిల్ కలెక్ట ర్లు, వీపీవోలు, వార్డు ఆఫీసర్లు, రిసోర్స్ పర్సన్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ విపత్తుల రక్షణ పై విధ్యార్థులకు అవగాహన కలిగి ఉండాలి

### -నర్సాపూర్ ఆర్డీవో శ్రీనివాసులు



నర్సాపూర్ పట్టణంలోని గిరిజన గురుకుల ఫైన్ ఆర్ట్స్ పాఠశాల లోజరిగిన విపత్తుల రక్షణ పై అవగాహన కార్యక్రమంలోపాల్గొన్న అధికారులు

**నర్సాపూర్, ఫిబ్రవరి 8. ప్రభాతవార్త:**
జాతీయ విపత్తులు సంభవించినపుడు వాటిని ఎదుర్కొనే అంశాల పై విధ్యార్థులకు అవగాహన కల్గి ఉండాలని నర్సాపూర్ ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని గిరిజన గురుకుల ఫైన్ ఆర్ట్స్‌పాఠశాల లో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ టీం సభ్యులు విపత్తుల పై విధ్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో శ్రీనివాసులు హాజరయ్యారు అకస్మాత్తుగా విపత్తులు సంబవించినప్పుడు వాటి నుండి ప్రజలను ఏవిదంగా కాపాడాలో టీం సభ్యులు ప్రాక్టికల్‌గా విద్యార్థులకు చేసి చూయించారు. ఈ సందర్బంగా ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చె వరదలకు, భారీ వర్షాలకు ప్రమాదాలు ఎదుర్కొవల్సి వస్తుందన్నారు. ఆ సమయంలో వారిని కాపాడాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. అగ్ని ప్రమాదాలు, భూకంపాలు సంభవించినపుడు కూడ వాటి నుండి ప్రజలను ఏలా కాపాడాలో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ టీం సభ్యులు క్లుప్తంగా వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో శ్రీనివాసులు తో పాటు మండల తహాశీల్దార్ కమలాద్రి, ఇన్స్‌పెక్టర్ మన్మోహన్ యాదవ్, ఆర్ఐ మహ్మద్ ఫైజల్, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా బిఆర్ఎస్ పార్టీ : వంటేరు ప్రతాప్‌రెడ్డి

**మర్కుక్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):**
బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుం బాలకు అండగా ఉంటుందని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన పెద్ద బోయిన కిష్టయ్య గతకొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందగా ఇతనికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును గురువా రం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలతో కలిసి ప్రతాప్‌రెడ్డి అతని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పార్టీ కార్యకర్తలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించారని తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలో సుమారు 325 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున చెక్కులను అందజేసి ఆదుకోవడం జరిగిందని పేర్కొన్నారు. కార్యకర్తలే పార్టీ అభివృద్ధికి పెద్ద దిక్కు అని, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా మని అన్నారు. క్షేత్ర స్థాయిలో రాబోయే ఎంపి ఎన్నికల్లో కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ నాచారం చైర్మన్ హరిపంతులు, బిసిసెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్య, నాయకులు నరేందర్‌రెడ్డి, రాజేశ్‌గౌడ్, కిష్టాగౌడ్, జుట్టు సుధాకర్, చెక్కల రాములు, చంద్రయ్య, పోచాగౌడ్, నర్సింలు, పోచి నర్సింలు, మేర వెంకటేశం, శ్రీనివాస్‌గౌడ్, గణేష్, తలకొక్కుల రాములు, శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మహేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల కార్యక్రమం

**నర్సాపూర్, ఫిబ్రవరి 8. ప్రభాతవార్త:**
నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో పారిశుధ్య వారోత్సవాల సందర్బంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం పంచాయతీ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ అధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. పంచాయతీ శాఖ అధ్వర్యంలో ఈ నెల 7 నుండి 15 వరకు పారిశుధ్య వారోత్సవాలను నిర్వహిస్తున్నారు ఇందులో బాగంగా ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల ఆంశాల పై పంచాయతీ సిబబ్బందితో కలిసి గ్రామంలో పారిశుధ్య పనులు నిర్వహించడం జరిగింది. అదేవిదంగా గ్రామంలో మురికికాలువల పరిశుభ్రం చేయుట, మంచినీటి సమస్యలు లేకుండా చూడటం, ఇంటిచుట్టు పక్కల పరిశుభ్రం, గుంతలలో నీరు నిలువ కుండా చేయడం, బహిరంగ మలవిసర్జన చేయకుండా వారి మరుగుదొడ్లను వాడుకోవాలని సూచించడం, మురుకి కాలువ ల చుట్టు దోమల నివారణకు మందు పిచికారి చేయడం వంటి పనులు పై గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ ఈ మేరకు గ్రామంలోని ప్రతి ఒక్కరుఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు పాటించాలని వారికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోగ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, అంగన్‌వాడి టీచర్ జ్యోతి, విధ్యాకమిటీ చైర్మన్ మల్లేష్, గ్రామస్తులు రామస్వామి, సత్తి, సిబ్బంది, ఆంజనేయులు, స్వరూప, ఇందిర తదితరులు పాల్గొన్నారు.


అచ్చంపేటలో ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల్లో బాగంగా పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న పంచాయతీ కార్దదర్శి శ్రీనివాస్ సిబ్బంది తదితరులు

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు : కలెక్టర్ రాజర్షిషా

**వెల్దుర్తి, ఫిబ్రవరి8 ప్రభాతవార్త:**
ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని, అందుకు అధికారులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం మాసాయిపేట మండలం హకీంపేట గ్రామంలో రైతు సంపత్ కుమార్ తనకు చెందిన 22 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తుండగా, అట్టి ఆయిల్ ఫామ్ సాగును కలెక్టర్ రాజర్షిషా పరిశీలించి, ఆయిల్ ఫామ్ మొక్కలకు నీళ్ల పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆరుతడి పంటల సాగుకు ప్రోత్సహిస్తుందని, రైతులు వరి పంటకు బదులు ఆరుతడి పంటలపై దృషి సారిస్తే నీటి పొదుపుతో పాటు పంటల దిగుబడి పెరిగి అధిక లాభాలు పొందవచ్చున్నారు. జిల్లాలో ఈ సంవత్సరం 5 వేల ఎకరాల ఆయిల్ ఫామ్ పంట సాగే లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటికీ ఆరు వందల ఎకరాల్లో పంట సాగు పూర్తయినట్లు తెలిపారు. ప్రభుత్వ లివిండ్ ఫుడ్ సంస్థ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పంటల పెంపకాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ పంట సాగు నాలుగేళ్ల పాటు అవుతుందని, అంత వరకు రైతులు వాణిజ్య పంటు వేసుకొని ఉపాధి పొందవచ్చని, ఈ పంట సాగుకు అవసరమయ్యే డ్రిప్‌కు ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, బీసీలకు 90 శాతం సబ్సిడీ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. పంట సాగుకు ఎకరాకు 50 వేల రాయితీ కల్పిస్తుందని, ఆలాగే నాలుగేళ్ల పాటు ఎకరాకు రైతులకు మెయింటనెన్స్ కింద 4,200 రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. మాసాయిపేట మండలంలోని హకీంపేట, అచ్చంపేట, వెల్దుర్తి మండలంలోని ఉప్పులింగాపూర్ గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు, మహాలక్ష్మీ పథకం ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా మహాలక్ష్మీ పథకం ఉచిత గ్యాస్ కోసం జిల్లాలో 1 లక్షా 57 మంది దరఖాస్తు చేశారని, అందులో 87 వేల దరఖాస్తులు సరిగ్గా ఉన్నాయని, 77 వేల దరఖాస్తులు తప్పుగా ఉండటం వల్ల వాటిని సరిచేయడం కోసం సంబంధిత గ్రామ కార్యదర్శులు, అంగన్వాడీలు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఫోన్ యాప్ ఇవ్వడం జరిగిందని, తప్పుగా దరఖాస్తు చేసిన వారి వివరాలను ఇంటింటికీ తిరిగి గ్యాస్ డెలివరీ రిసిప్ట్ ఉన్న ఖాతా నెంబర్, పూర్తి వివరాలు సేకరించి స్పష్టమైన సమాచారం ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలని ఆయను ఆదేశించారు. ఉప్పులింగాపూర్‌లో మొత్తం 256 మంది దరఖాస్తు చేసుకోగా, 160 సరిగ్గా ఉన్నాయని, 90 దరఖాస్తులు తప్పుగా ఉన్నాయని, వాటిని క్షేత్రస్థాయిలో అధికారులు సరిచేయాలని ఆదేశించారు. ఈ నెల 14వ తేదీ వరకు నిర్వహించే ప్రత్యేక పారిశుద్ధ్య పనుల కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక అధికారులు, గ్రామ స్థాయి సిబ్బంది నిర్వహించాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో మాసాయిపేట తహశీల్దార్, ఎంపీడీవో వెంకటనర్సమ్మ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ఆయిల్ ఫామ్ సాగును పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

## కపూర్‌నాయక్‌తండాకు ఎర్రబస్ వచ్చిందోచ్..!

**హుస్నాబాద్, ఫిబ్రవరి8, ప్రభాతవార్త**
స్వాతతత్ర్యం సిద్దించిన అనంతర కాలం నుండి ఈ గిరిజనతండ మారుమూల పల్లెలు ఎర్రబస్‌నును కానిందిలేదు.. ఈ నేపథ్యంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రిగా హుస్నాబాద్ శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్ బాధ్యతలు చేపట్టిన మీదట ఆ గిరిజనుల కల నేరవేరిందని చెప్పవచ్చు. గురువారం నాడు మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఆదేశాల మేరకు ఆర్టీసి అధికారులు కపూర్‌నాయక్‌తండకు బస్‌ను పంపించగా ఆ బస్‌ను అక్కడి తాజా మాజీసర్పంచ్ బానోతు సంతోష్ నాయక్, మాజీ ఎంపిటిసి సభ్యులు, కాంగ్రెస్‌పార్టీ అధికారప్రతినిధి భాస్కర్‌నాయక్‌లు ప్రారంభించి అందులో ప్రయాణం చేశారు. ఈ కపూర్‌నాయక్‌తండ బస్‌సర్వీస్ నిత్యం కపూర్‌తండ పరిధిలోని బాల్యానాయక్‌తండ, పూసలతండ, తుక్కితండ, దూదియానాయక్‌తండ, కొత్తతండలకు బస్ సౌకర్యాన్ని కల్పించారు. ఆర్టీసి ఎర్రబస్ రాకపట్ల గిరిజనంలో సంభ్రమాశ్చార్యాలు వెల్లివిరుస్తున్నాయి, ఇన్నేళ్ళ కాలం నుండి ఇక్కడి గిరిజనులు కాలిబాటనే ఆశ్రయించాల్సి చచ్చిందని ఇపుడు బస్ సౌకర్యం కల్పించడం పట్ల బానోతు సంతోష్‌నాయక్, భాస్కర్‌నాయక్‌లు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ అధజకారప్రతినిధి కేడం లింగమూర్తి, హుస్నాబాద్ సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మండల అధ్యక్షులు జంగపల్లి అయిలయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ బుర్రపభ్రాకర్‌గౌడ్, బండి కుమార్, వెన్న రాజు, వాసాల లింగయ్య, గుగులోతు రాజునాయక్, వైరగోని శ్రీనివాస్ యాదవ్, అజ్మీర వీరన్ననాయక్, అజ్మీర అనిల్‌నాయక్, బానోతు మంగియానాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ఇచ్చిన ఎర్రబస్ హామీని నెరవేర్చిన మంత్రి ప్రభాకర్..

శాసనపభ ఎన్నికల సమయంలో అక్కడి గిరిజనులకు హామీ ఇచ్చి అమలు చేసిన రాష్ట్ర రవాణాశాఖామంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి మండల నాయకులు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నాయకులు జంగపల్లి అయిలయ్య, బొలిశెట్టి శివయ్య, బుర్రపభ్రాకర్‌గౌడ్ తదితరులుపాల్గొని పాలాభిషేకం చేశారు.



అక్కన్నపేట మండలం కసూర్‌నాయక్‌తండ గ్రామంలో ఆర్‌టిసి బస్‌ను ఆరంభిస్తున్న తాజా మాజీసర్పంచ్ సంతోష్‌నాయక్

## హత్యకు దారితీసిన వివాహేతర సంబంధం

**హత్నూర ఫిబ్రవరి 8: ప్రభాతవార్త:**
డబ్బులు అడిగినందుకు వివాహితను దారుణంగ హత్య చేసిన సంఘటన హత్నూర పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం వెలుగు చూసింది. హత్నూర ఎస్.ఐ.సుభాష్ కథనం ప్రకారం హత్నూర మండలం మాదారం గ్రామానికి చెందిన మాదిగ.దత్తయ్యకు, గోవింద్‌రాజ్‌పల్లి గ్రామానికి చెందిన వివాహిత వడ్డే సునిత(35)తో రెండు నెలల క్రితం పరిచయం ఏర్పడి, అక్రమ సంబందంకు దారితీసిందని అన్నారు. మాదారం గ్రామశివారులో వీరు కలుసుకునే వారని ఎస్.ఐ.తెలిపారు. కలిసిన ప్రతిసారి దత్తయ్య, వడ్డే సునితకు 500 ఒకసారి వెయ్యి రుపాయాలు ఒకసారి ఇచ్చాడని అన్నారు. ఇవిసరిపోవని ఎక్కువ డబ్బులు ఇవ్వాలని సునితాడిమాండ్ చేయడంతో, సునితను హత్యచేయాలని నిర్ణయించుకున్న దత్తయ్య గతనెల జనవరి31న, సునితను మాదారం శివారులోకి తీసుకెళ్ళీ అక్కడ ఉన్న బండరాయితో కొట్టిచంపి, వెంట తెచ్చుకున్న పెట్రోల్ పోసి నిప్పుఅంటించాడని అన్నారు. శవం పూర్తిగా, కాలిపోకపోవడంతో సమీపంలోని కుంటలో పడేసి, పైనుండి బండరాళ్ళు పెట్టాడని అన్నారు. సునితా కనిపించడంలేదని, కుటుంభీకులు విషయాన్ని పోలీసులకు పిర్యాదు చేయగా, బుదవారం మాదిగ.దత్తయ్యను ఆదుపులోకి తీసుకుని విచారించగా జరిగి సంఘటన గురించి వివరించడంతో, గురువారం హత్నూర ఎస్.ఐ. సుభాష్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని కుంటనుండి బయటకు తీశారు. మృతురాలి సోదరుడు వడ్డే హన్మంతు పిర్యాదు మేరకు కెసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తూన్నామని ఎస్.ఐ.సుభాష్ తెలిపారు. మృతురాలు వడ్డే సునితకు ఇద్దరు కుమారులు ఉన్నారని గ్రామస్థులు తెలిపారు.


ఘటన స్థలంలో విచారణ జరుపుతున్న పోలీసులు


మృతురాలు వడ్డే సునితా

## అక్రమ ఇసుక రవాణాపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

### -ఇసుక డంపును స్వాధీనం

**గజ్వేల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారి పక్కన విచ్చలవిడిగా అక్రమంగా ఇసుక డంప్‌లను గుర్తించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ప్రజ్ఞాపూర్ గ్రామ శివారులో టిఎస్ 36 టిఏ 4536 నెంబర్ గల లారీలో నుండి ఇసుకను డంపు చేస్తుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసినా, పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించినా, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100కు లేదా టాస్క్‌ఫోర్స్ అధికారులకు 9712667447, 8712667446 నెంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు.


పోలీసులు స్వాధీనం చేసుకున్న ఇసుక లారీ



నూతనంగా ఎంపికైన సభ్యులను అభినందిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

## కాలనీ అభివృద్ధిలో నా మద్దతు ఎప్పుడూ ఉంటుంది : ఎమ్మెల్యే వివేకానంద

నిజాంపేట్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: కాలనీ అభివృద్ధిలో నావంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, సంక్షేమ సంఘాల ఐకమత్యతో కాలనీల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే కెపి వివేకానంద సూచించారు. గురువారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బాచుపల్లికి చెందిన ఏబిఆర్ ప్రవీణ్ ఆంటిలియా నూతన సంక్షేమ సంఘం అధ్యక్షులుగా నియమితులైన జి.మహేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డి.నాగేశ్వరరావులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుబ్బారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కెపి వివేకానందను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద నూతనంగా ఏర్పడిన సంక్షేమ సంఘ అధ్యక్ష, కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేరాలను కట్టుదిట్టం చేసేందుకు సీసీ కెమరాలు ఎంతో మేలు : ఎమ్మెల్యే మల్లారెడ్డి



1వ వార్డు బాపూజీ నగర్‌లో సీసీ కెమరాలనుప్రారంభిసస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: నేరాలను కట్టుదిట్టం చేసేందుకు సీసీకెమరాలు ఎంతో అవసరమని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సి.హెచ్.మల్లారెడ్డి తెలిపారు. కంటోన్మెంట్ 1వ వార్డు శ్రీ ముత్యాలమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన సీసీకెమరాలను జంపన ప్రతాప్‌తో కలిసి ప్రారంభించారు. సీసీ కెమరాలను డొనెట్ చేసిన బిఆర్ఎస్ నేత అరుణ్ యాదవ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్‌రావ్, దుర్గేశ్, అజిత్ పాల్గొన్నారు.

## చెరుకుపల్లి కాలనీలో రోడ్ల నిర్మాణాలను చేపట్టాలి: ఎండి. జాకీర్



కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉపకమిషనర్ వడ్డేపల్లి నర్సిమ్మాకు చెరుకుపల్లికాలనీ-1లో రోడ్ల నిర్మాణాలకు చొరవచూపాలని వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ డివిజన్ చెరుకుపల్లి కాలనీలో గతంలో ప్రతిపాదించిన రోడ్ల నిర్మాణాలకు అధికారులు చర్యలు చేపట్టాలని కుత్బుల్లాపూర్ మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీడివిజన్ అధ్యక్షులు మహ్మద్ జాకీర్ విజ్ఞప్తిచేశారు. గురువారం కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉపకమిషనర్ వడ్డేపల్లి నర్సింహ్మాకు కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. చెరుకుపల్లికాలనీ-1లో రోడ్‌నెంబరు 2 కుటుంబరావు ఇంటినుండి నర్సింహ్మా ఇంటివరకు, అప్పాలబస్తీ ఎదురుగా సురేందర్‌రెడ్డి ఇంటిదగ్గర నుండి సుబ్బారావు ఇంటివరకు, మీసాలరాములు ఇంటివరకు, శ్రీనివాస్ ఇంటినుండి మల్లేశ్‌జ్యోతి ఇంటివరకు రోడ్డునెంబరు 16,18లో యం.రాజు ఇంటిమీదుగా తిరుపతిరెడ్డి, పరమేశ్ ఇంటివరకు, రోడ్‌నెంబరు 5,7,8కిశోర్‌చారి ఇంటి నుండి రామిరెడ్డి ఇంటివరకు, బాస్కర్ ఇంటి దగ్గరనుండి ఎల్లయ్య ఇంటివరకు రోడ్ల నిర్మాణ పనులను చేపట్టాలని విజ్ఞప్తిచేశారు.

## నగదు పోగోట్టుకున్న మహిళాకు నగదు అందజేసిన గోషామహల్ ట్రాఫిక్ పోలీసులు



బేగంబజార్,ఫిబ్రవరి 8ప్రభాతవార్త: నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో జరుగుతున్న నుమాయిష్‌ను తిలకించేందుకు వచ్చి పోగొట్టుకున్న నగదు విధినిర్వహణలో ఉన్న గోషామహల్ ట్రాఫిక్ మహిళా కానిస్టేబుల్‌కు దొరికాయి. వెంటనే ఈవిషయాన్ని గోషామహల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె.మహేష్‌కు సమాచారం అందించారు.ట్రాఫిక్ పోలీసు ఔట్ పోస్టులో మైక్ ద్వారా అనౌన్స్ చేయడంతో బాధిత మహిళా సంపూర్ణ లక్ష్మి ట్రాఫిక్ పోలీసు ఔట్ పోస్టుకు చేరుకుని పూర్తి వివరాలు చెప్పడంతో ఆమెకు నగదును అందచేసి శబాష్ పోలీసు అనిపించుకున్నారు.



పికెట్‌లో మాజీ మంత్రి డి.నర్సింగ్‌రావ్‌కు నివాళులరిస్తున్న కంటోన్మెంట్ బిజెపి ఇన్‌ఛార్జి ఎన్.శ్రీగణేష్,కాంగ్రెస్ నేతలు సంజీవరావ్,సురేశ్,అశోక్ తదితరులు

## మాజీ మంత్రి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : బొల్లుకిషన్



పికెట్‌లో మాజీ మంత్రి నర్సింగ్‌రావ్‌కి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేత బొల్లు కిషన్ తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రజలకు ఎనలేని సేవలు అందించిన మాజీ మంత్రి, దివంగత డి.నర్సింగ్‌రావ్ సేవలు మరువలేనివని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ కంటోన్మెంట్ ఇన్‌ఛార్జి బొల్లు కిషన్ తెలిపారు. నర్సింగ్‌రావ్ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం పికెట్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దివంగత నర్సింగ్‌రావ్ కుమారుడు కాంగ్రెస్ నేత డీ.ఎన్.సంజీవ రావ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు గుంటి క్రిష్ణ, ఎస్.వెంకటేశ్, నాగిరెడ్డి, నందు, వాసు, రాజశేఖర్, రాజేశ్, సర్వేశ్, సచిన్ పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్**



పనులను పరిశీలిస్తున్న కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

వివేకానంద నగర్ కాలనీ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్‌టిఆర్‌నగర్ నుండి పీజెఆర్‌నగర్ వరకు వెళ్ళే రహదారిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం డివిజన్ కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సీసీ రోడ్డు నిర్మాన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, గుడ్ల శ్రీనివాస్, సిహెచ్ భాస్కర్, పోశెట్టిగౌడ్, మహేష్, మహబూబ్, వర్క్ ఇన్స్‌పెక్టర్ రవి కుమార్ పాల్గొన్నారు.

## అందెశ్రీని సత్కరించిన రమణాచారి



తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీని సన్మానిస్తున్న డా. కె.వి.రమణాచారి దంపతులు

నాంపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : ప్రముఖ విశ్రాంత ఐఎఎస్ అధికారి, సాంస్కృతిక సౌజన్యమూర్తి డా. కె.వి.రమణ 72వ జన్మదిన వేడుకలు రెడ్‌హిల్స్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం ఉదయం నుండి ప్రముఖుల శుభాకాంక్షలతో కన్నులపండువగా సాగాయి. ఈ వేడుకలకు ఉభయ తెలుగురాష్ట్రాల నుండి అనేకమంది ప్రఖ్యాతిగాంచిన సాహితీవేత్తలు, డాక్టర్లు, సాంస్కృతిక సంస్థల అధిపతులు, రచయితలు, పాత్రికేయులు, ప్రముఖ వాణిజ్య పారిశ్రామికవేత్తలు, వివిధ రంగస్థల, టీవి, సినీ కళాకారులు, జానపద, శాస్త్రీయ, సంప్రదాయ నృత్యకళాకారులు, పలు ప్రభుత్వ ప్రభుత్వేతర శాఖల్లో పనిచేస్తున్న అధికారులతోపాటు తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రకటింపబడిన జయజయహే తెలంగాణ రచయిత అందెశ్రీ తదితరులు వందల సంఖ్యలో విచ్చేసి డా. కె.వి.రమణాచారిని ఘనంగా సత్కరించి ఆయన సాంస్కృతిక, సాహిత్య, సామాజిక, ఆధ్యాత్మిక తదితర ఎన్నో రంగాలకు చేస్తున్న విశేషసేవలు అనితరసాధ్యమని కొనియాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు



సిఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న వట్టినాగులపల్లి కాంగ్రెస్ నాయకులు

నార్సింగి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్కా సుమన్ దిష్టిబొమ్మను గురువారం గండిపేట మండలం వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శిశుపాల్‌సింగ్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డిపై అల్కా మాటలు మాట్లాడితే బట్టలిప్పి కొడ్తామని హెచ్చరించారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రంను బిఆర్ఎస్ నాయకులు పదేళ్ల పాలించి, అడుగడుగునా తెలంగాణ ప్రజల కష్టంను కమీషనర్ల రూపంలో దండుకొని, లక్షల కోట్ల అప్పుల్లో ముంచారని ఆరోపించారు. భారీ ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, కాకతీయ ఇలా ఏ పతకం చేపట్టినా వేల కోట్లల్లో అవినీతికి పాల్పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మపురి ముదిరాజ్, తారాసింగ్, కుమ్మరి శంకర్, బుడాల అరుణ్ కుమార్ ముదిరాజ్, రాగం సురేష్, మల్లేష్, సాయి, శ్రీకాంత్, లక్ష్మణ్, రాము, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణభారతావనిలో ఏకైక సినీ స్వరం ఘంటసాల



ప్రసంగిస్తున్న ప్రముఖ సాహితీవేత్త, ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ వెంకట్ గరికపాటి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: దక్షిణ భారతావనిలో రాజసం తొణికిసలాగే ఏకైక సినీ స్వరం ఘంటసాల అని ప్రముఖ సాహితీవేత్త, ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ వెంకట్ గరికపాటి అన్నారు. గురువారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో శ్రీరామ సాంస్కృతిక సేవ సంస్థ అధినేత గోర్తిచంద్రశేఖర్ ఆధ్వర్యంలో పద్మశ్రీ ఘంటసాల వేంకటేశ్వరరావు జ్ఞాపకాలతో 'పాడుతా తీయగా చల్లగా' పేరుతో సినీ సంగీత విభావరి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన వెంకట్ గరికపాటి మాట్లాడుతూ ఘంటసాల స్వరం తెలుగుజాతికి వరం అని, అలనాటి పాటలు సాహిత్య సమ్మేళితమైనవని, అద్భుతమైన స్వరమాధుర్యంతో కూడుకుందని, అవి ఆల్‌టైమ్ హిట్స్ అని అన్నారు. ఆయన పాటలు పాడిన నిర్మాతలకు కాసులవర్షాలు కురిపించాయన్నారు. ఈ కార్యక్రమంలో గాయనీ గాయకులు బాలకామేశ్వరరావు, వై.రామకృష్ణ, రమణ,రేవతి, చందన, పవన్‌ఉమాపతి, హర్ష, సింధుజ, మహతి, భరద్వాజ్, అభిజ్ఞ అద్భుతంగా గానం చేశారు.

## చైన్ స్నాచర్‌ను పట్టుకున్న అల్వాల్ పోలీసులు

అల్వాల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుడిని ఇరవై నాలుగు గంటలు లోపు పోలీసులు కటకటాలు వెనుకకు నెట్టారు. సంఘటకు సంబంధించి అల్వాల్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కరీంనగర్ జిల్లాకు చెందిన పమ్మిడి ప్రేమ్ కుమార్(25) జీవనోపాధి కోసం నగరానికి రెండు సంవత్సరాలు క్రితం వచ్చి నగర శివారు సుచిత్ర వద్ద ఉంటున్నాడు. ఫాల్ సీలింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆర్థిక పరమైన ఇబ్బందులు నేపథ్యంలో చైన్ స్నాచింగ్ చేయడానికి సమాయత్తం అయ్యాడు. ఈ నెల 7వ తేదీ మద్యాహ్నం జెజె నగర్‌లోని బాగ్య నిలయం అపార్ట్‌మెంట్ వద్ద కొంత సేపు రెక్కీ నిర్వహించడం జరిగింది. రెండవ ఫ్లోరకు వెళ్ళి నిందితుడు ఓ ఫ్లాట్ కాలింగ్ బెల్ నొక్కాడు. తలుపు తీసిన బాధితురాలి కళ్ళల్లో కారం చల్లాడు. భయభ్రాంతులకు గురైన ఆమె అరవడంతో మెడలోని గొలుసును లాక్కొని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు సీసీ ఫుటేజిలను జల్లెడ పట్టారు. ఈ నెల 8వ తేదీ ఉదయం రామ్‌నగర్‌లో అనుమానాస్పదంగా బైక్‌పై సంచరిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా స్నాచింగ్ విషయం బయట పడింది.

## షాపూర్‌నగర్ రోడ్లకు ఇరువైపులా ఆక్రమణల తొలగింపు



కుత్బుల్లాపూర్ టౌన్‌ప్లానింగ్ సహాయ సిటీప్లానర్ సాయిబాబా, ట్రాఫిక్‌పోలీసు విభాగం ఎసిపి శ్రీనివాస్, ఇంజనీరింగ్ డిప్యుటీ ఇంజనీరు భాను ప్రకాశ్ తదితరులు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 8 ప్రబాతవార్త : షాపూర్‌నగర్ ప్రధాన రహదారికి ఇరువైపులా రోడ్లను ఆక్రమించి నిర్వహిస్తున్న ఆక్రమణలను అధికారయంత్రాంగం గురువారం తొలగించారు. కుత్బుల్లాపూర్ టౌన్‌ప్లానింగ్ సహాయ సిటీప్లానర్ సాయి బాబా, ట్రాఫిక్ పోలీసు సహాయ కమిషనర్ శ్రీనివాస్, ఇంజనీరింగ్ అధికారి బానుప్రకాశ్‌ల ఆధ్వర్యంలో గురువారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆక్రమణల తొలగింపును ముమ్మరం చేశారు. వాహణదారులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బందకరంగా మారిన ఆక్రమణల తొలగింపుతో స్థానికంగా ఉద్రిక్తపరిస్థితి చోటుచేసుకుంది. ప్రతినిత్యం వేలవాహనాలతో కిటకిటలాడే రంగాధియోటర్ చౌరస్తా వద్ద వాహనదారులు, పాదచారులు పడుతున్న ఇబ్బందులకు తోడు ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులమేరకు ఆక్రమణల తొలగింపుపై చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## పొంగి పొర్లుతున్న డ్రైనేజీ



వెంగళరావునగర్ కాలనీ ఏ టైప్ పార్కు వద్ద రోడ్డుపై పారుతున్న డ్రైనేజిని పరిశీలిస్తున్న కన్‌జ్యూమర్ రైట్స్ ప్రొటక్షన్ ఫారమ్ నేషనల్ సెక్రటరీ డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త : వెంగళరావునగర్ కాలనీలోని ఏ టైప్ పార్కు చుట్టు నిత్యం డ్రైనేజి పొంగిపొర్లడంతో రోడ్లమీద డ్రైనేజీ ఏరులై పారుతుంది. అదేవిధంగా పార్కుకు వాకింగ్‌కు వచ్చే వాకర్స్‌కు, స్థానికంగా నివాసితులకు నిత్యం డ్రైనేజి పొంగడం వల్ల దుర్వాసనతో కాలనీ వాసులు నివసించలేని పరిస్థితి నెలకొంది. ఈడ్రైనేజి నీరు పార్కు వద్ద నుంచి ప్రధాన రహదారి మీదుగా ప్రభుత్వ పాఠశాల భవాని మెడికల్ షాపువరకు వెలుతుండటంతో నిత్యం పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈవిషయమై స్థానికంగా ప్రజలు ఎన్నిమార్లు సంబందిత అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని వాపోయారు. దీనితో కన్‌జ్యూమర్ రైట్స్ ప్రొటక్షన్ ఫారమ్ వోఆర్‌జి జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి వెంటనే స్పందించి ఆప్రాంతాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరించే దిశగా అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. దీనితో అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజి సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించారు.

## మోడీ నాయకత్వంలో ఊహకందని అభివృద్ధి

**డా.కొరదాల నరేష్**



గావ్ ఛలో బస్తీ ఛలో అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న నరేష్

మూసాపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం ఊహకందని అభివృద్ధి సాధించిందని డాక్టర్ కె.నరేష్ పేర్కొన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ మహంకాళి నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం ఉదయం 8 గంటల నుండి బూత్ నెంబర్ 500, 501లలో చేపట్టిన గావ్ ఛలో బస్తీ ఛలో అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గావ్ ఛలో ఇంచార్జ్ డాక్టర్ నరేష్ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రధాన మంత్రి అయిన దగ్గరనుంచి ఇప్పటి వరకు దేశానికి ప్రజలకు చేసిన సేవలు, రామజన్మ భూమిలో రామునికి గుడి నిర్మాణం జరిగిన విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ మణి భూషణ్, జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, నరేందర్‌రెడ్డి, నేషనల్ కో ఆర్డినేటర్ కుమార్ యాదవ్, జిల్లా మాజీ సెక్రటరీ కేశవరావు, సీనియర్ నాయకులు రామ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి టప్పా రఘురాం, బీజెవైఎం కన్వీనర్ రామకృష్ణ, బీజెవైఎం అధ్యక్షుడు రాహుల్, ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి రమేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, రమేష్, జ్యోతి, అనూష, రాజు, నరసింహా, సంతోస్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

**నంగారాభేరి లంబాడీ హక్కుల పోరాట సమితి**



ప్రెస్‌క్లబ్‌లో అభివాదం చేస్తున్న వెంకట్ బంజారా, శ్రీనివాస్‌నాయక్, గణేష్‌నాయక్ తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త: లంబాడీల ఆరాధ్యదైవం సేవాలాల్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని నంగారాభేరి లంబాడీ హక్కుల పోరాట సమితి డిమాండ్ చేసింది. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి జాతీయ అధ్యక్షులు పుట్టంగండి శ్రీనివాస్‌నాయక్, రాష్ట్ర అధ్యక్షులు దారావత్ గణేష్‌నాయక్, వెంకట్ బంజారాలు మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సద్గురు సేవాలాల్ జయంతి ఉత్సవాలను జరుపుకునేందుకు ప్రతిజిల్లాకు 5కోట్ల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించాలన్నారు. అలాగే కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వంలో లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలన్నారు. ఈనెల 12వ తేదీ సాయంత్రం 6గంటలలోపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారికంగా ప్రకటించాలని లేనిపక్షంలో 13న అసెంబ్లీని ముట్టడిస్తామన్నారు. ఈసందర్భంగా నూతన కమిటీ లను ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షులుగా గణేష్‌నాయక్, ప్రధాన కార్యదర్శులుగా జలందర్ నాయక్, బి.సుధీర్ చక్రవర్తి, ఉపాధ్యక్షులుగా నేనావత్ రాజు నాయక్, మహిళా అధ్యక్షురాలిగా సుశీలానాయక్ తదితరులను ఎన్నుకున్నారు.

## అద్భుతంగా సాగిన సత్యహరిశ్చంద్ర నాటక ప్రదర్శన

చిక్కడపల్లి, ఫిబ్రవరి 8ప్రభాతవార్త: బలిజేపల్లి లక్ష్మీకాంతం రచించిన సత్యహరిశ్చంద్ర నాటకం డాక్టర్ శూలపాణి నిర్వహణలో గురువారం రాత్రి రసరమ్యంగా ప్రదర్శించారు. గురువారం రాత్రి త్యాగరాయ గానసభ నిర్వహనలో విశ్రాంత ఐఎఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి 72వ జన్మదినోత్సవాల సందర్భంగా ఐదు రోజుల పాటు జరిగే సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా సత్యహరిశ్చంద్ర నాటక ప్రదర్శన గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బూర్గుల మధుసూదన్ హాజరై అద్భుతంగా నాటక ప్రదర్శన నిర్వహించిన కళాకారులను సత్కరించారు.

## హైటెక్స్‌లో ప్రారంభమైన జిఎస్ఐ ఎక్స్‌పో 2024



గచ్చిబౌలి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : హైటెక్‌సిటీ పరిధిలోని హైటెక్స్‌లో గిఫ్ట్ అండ్ స్టేషనరీ ఇండియా(జిఎస్ఐ) ఎక్స్‌పో 2024 గురువారం ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ ఎక్స్‌పోలో దేశ, విదేశాలకు చెందిన ప్రముఖ బ్రాండింగ్ సంస్థలు తమ ఉత్పత్తులను ప్రదర్శనకు ఉంచాయి. ఎక్స్‌పో ప్రారంభోత్సవం సందర్భంగా గెలాక్సియా ఇంచార్జ్ రాఖీ ముఖర్జీ మాట్లాడుతూ ది కార్పొరేట్ గిఫ్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(సిజిఏఐ) స్వచ్ఛంద సంస్థకు చెందిన సభ్యులు ఈ ఎక్స్‌పోలో పాల్గొంటున్నారని తెలిపారు. ఇండియన్ స్టేషనరీ ఇండస్ట్రీలో వచ్చిన విప్లవాత్మకమైన ప్రొడక్ట్స్‌ను ప్రదర్శనకు ఉంచారన్నారు. బ్రాండింగ్ మిషనరీ, కెమెరాలు, హ్యాండీ క్రాఫ్ట్స్, నావెల్టీస్,కంప్యూటర్, మొబైల్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, డ్రైఫ్రూట్స్, గిఫ్ట్ హ్యాంపర్స్, కాస్ట్యూమ్, స్కూల్, కాలేజీలు, ఆఫీసులకు సంబంధించిన స్టేషనరీలను ప్రదర్శనలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. హైదరాబాద్ కేంద్రంగా జాతీయ, అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ సంస్థలు, ఫార్మా కంపెనీలు ఉండడంతో కార్పొరేట్ గిఫ్ట్ వ్యాపారం నగరంలో ఎక్కువగా జరుగుతుందన్నారు. తెలంగాణలో 230 మిలియన్ డాలర్ల కార్పొరేట్ గిఫ్ట్ వ్యాపారం సాగుతుందని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని నగరంలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు రాఖీ ముఖర్జీ తెలిపారు.

## క్రైస్తవ సమాజమంతా ప్రభుత్వానికి అండగా ఉంటుంది



సమావేశమైన క్రైస్తవ సంఘాల రాష్ట్ర నాయకులు, బిషప్‌లు, పాస్టర్లు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని క్రైస్తవ సమాజమంతా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉంటామని తెలంగాణ యూనైటెడ్ క్రిస్టియన్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్(టియుసిపిఏ), బంజారా ఫెలోషిప్ ఆఫ్ ఇండియా(బిఎఫ్ఐ), జంటనగరాల పాస్టర్స్, లేమెన్ ఫెలోషిప్(టిసిపిఎల్ఎఫ్), దక్కన్ అమెరికా బాప్టిస్ట్ కౌన్సిల(డిఏబిసి), యూనైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్(యుపిఎఫ్), జంటనగరాల క్రిస్టియన్ యూత్ ఫెలోషిప్(టిసిసివైఎఫ్) సంయుక్తంగా నిర్వహించిన సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది. ఈ సంవత్సరం మార్చి నెలలో అన్ని క్రైస్తవ సంఘాలతో కలిసి లక్ష మందితో 'ఐక్య మహాసభ' నిర్వహించాలని నిర్ణయించింది. గురువారం జరిగిన క్రిస్టియన్ అసోసియేషన్‌ల సమావేశం తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ సెనాడ్(టియుసిఎస్) తెలంగాణ సొసైటీ చట్టం కింద నమోదు) ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రాండ్‌పాట్రన్స్ బిషప్ లాజర్ లాల్‌సింగ్, బిషప్ కె.తిమోతి, రేవరెండ్ పి.మెన్నో జోయెల్, నవీన్ చైత్య(అధ్యక్షుడు), బిషప్ కె.విద్యాసాగర్(ఉపాధ్యక్షుడు), జోసెఫ్ అంజన్న(సంయుక్త కార్యదర్శి), కమిటీ సభ్యులు డి.సువర్తమ్మ పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు రెండు లక్షలు అందజేసిన ఎమ్మెల్యే కాలేరు

హైదరాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: నిరుపేదల దహన సంస్కారాలకు అండగా నిలుస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గురువారం 40 మందికి సంబంధించి రెండు లక్షల రూపాయలను విడుదల చేశారు. ఈ మేరకు రెండు లక్షల రూపాయల చెక్కును హిందు స్మశానవాటిక కార్యదర్శి కుమార్‌కు అందజేయడం జరిగిందన్నారు.





మాష్టర్ ఆఫ్ ఫార్మాసిలో గోల్డ్‌మెడల్ అందుకుంటున్న విద్యార్థినీ ఆర్.ఎన్.నమ్రత

## మాష్టర్ ఆఫ్‌ఫార్మాలో గోల్డ్‌మెడల్

బేగంబజార్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: ఓల్డ్ ఇజ్,గోల్డ్ అనే నానుడి పదాన్ని నిజం చేసి చూపించింది.పాతనగరం పురానాపూల్ ప్రాంతానికి చెందిన ఓ దళిత విద్యార్థినీ మాష్టర్ ఆఫ్‌ఫార్మాలో గోల్డ్‌మెడల్ సాధించింది. మెహదీపట్నంలోని జి.పుల్లా రెడ్డి కళాశాలల్లో పురానాపూల్ చంద్రికపురం ప్రాంతానికి చెందిన ఆర్.ఎన్.రావుల నర్సింగ్‌రావు కుమార్తె విద్యార్థినీ ఆర్.ఎన్.నమ్రత మాష్టార్ ఆఫ్ ఫార్మాసిలో రిసెర్చ్ చేసింది. కళాశాల అధ్యాపకుల ప్రోత్సాహంతో నమ్రత పట్టుదలతో చదివి గోల్డ్‌మెడల్ సాధించింది. కళాశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రొఫెసర్ చేతుల మీదుగానమ్రత గోల్డ్‌మెడల్‌ను అందచేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థినులు,కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.చంద్రికపురం బస్తీవాసులు నమ్రతను అభినందించారు.

## బాల్కసుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలు క్రైస్తవులు క్షమించరు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ సిఎం రేవంత్‌రెడ్డిపైచేసిన అనుచిత వ్యాఖ్యలను సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అనీల్‌కుమార్ యాదవ్, బుసమల్ల మైఖేల్ ప్రసన్న తీవ్రంగా ఖండించారు. గురువారం చిక్కడపల్లిలో మాట్లాడుతూ ఓయు ఉద్యమనాయకుడిగా చెప్పుకునే బాల్కసుమన్ కెసిఆర్ కుటుంబానికి పెద్దబానిసగా ఉన్నారని, కెసిఆర్ నుంచి మెప్పు పొందడానికి ఇలాంటి చౌవకబారు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.

## 28న ట్రైడెంట్ చక్కర కర్మాగార భూముల వేలం



ట్రైడెంట్ చక్కర కర్మాగారం దృశ్యం

**సంగారెడ్డి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**
చెరుకు రైతులకు బకాయి బిల్లులు, కర్మాగార కార్మికుల వేతనాలను అందించేందుకు ఈ నెల 28వ తేదీన జహీరాబాద్ మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలో గల ట్రైడెంట్ చక్కర కర్మాగార భూములను వేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి కర్మాగారానికి నోటీసులు అందాయి. చెరుకును కర్మాగారానికి తోలిన రైతులకు గత సంవత్సరంకు సంబంధించి 9 కోట్ల రూపాయలు బకాయి పడ్డ విషయం పాఠకులకు విధితమే. బకాయిలు చెల్లించడంలో యాజమాన్యం విఫలం కావడంతో రెవిన్యూ రికవరీ యాక్టును అనుసరించి కర్మాగారానికి సంబంధించి 41 ఎకరాల భూమిని వేలం వేయనున్నారు. వేలంలో వచ్చిన డబ్బులను రైతులకు బకాయి డబ్బులు చెల్లించనున్నారు.

## ప్రభుత్వ కార్యాలయానికి సిఎం చిత్రపటం అందజేత



మర్కుక్ పిహెచ్‌సిలో సిఎం చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**మర్కుక్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):**
కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండల అధ్యక్షుడు కనకయ్యగౌడ్ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటాలను మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్‌రావుకు, మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉండాలన్న ఉద్దేశ్యంతో ఫోటోలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాములపర్తి మాజీ సర్పంచ్ తిరుమల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం, నాయకులు శంకర్, జితేందర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎఫ్‌డిసి చైర్మన్

**మర్కుక్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని వర్ధరాజ్‌పూర్ గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ గ్రామ మాజీ అధ్యక్షుడు గొడుగు ఆంజనేయులు రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ మృతుడు బిఆర్‌ఎస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పనిచేశారని, అతను రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం చాలా బాధాకరమని సంతాపం వ్యక్తం చేశారు. మృతుడు ఆంజనేయులు బిఆర్‌ఎస్ పార్టీలో సభ్యత్వం ఉన్నందున త్వరలోనే రూ.2 లక్షల బీమా చెక్కును అతని కుటుంబానికి అందిస్తామని తెలిపారు. ఆయనతో పాటు మండల కో-ఆప్షన్ సభ్యులు సాహెర నరేష్, స్థానిక తాజా మాజీ సర్పంచ్ ప్రవీణ్, నాయకులు మంత్రం నర్సింలు, గ్రామస్తులు ఉన్నారు.

## మంత్రి కొండా సరేఖను కలిసిన శివ్వంపేట మాజీ సర్పంచ్



మంత్రి కొండా సురేఖను సన్మానిస్తున్న మాజీ సర్పంచి స్రవంతి నవీన్‌గుప్త

**శివ్వంపేట, ఫిబ్రవరి8 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి, మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖను శివ్వంపేట మాజీ సర్పంచి పులిమామిడి స్రవంతి నవీన్‌గుప్త సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. యువ నాయకులు స్రవంతి నవీన్‌గుప్త ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమని మంత్రి కొండా సురేఖ స్రవంతి నవీన్ గుప్తను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పర్యటనలో భాగంగా త్వరలో శివ్వంపేట మండలంలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలిస్తానని స్రవంతి నవీన్‌గుప్త విజ్ఞప్తిపై స్పందిస్తూ ఆమె హామీ ఇచ్చారు. ఆయన వెంట సీనియర్ నాయకులు బిచుకుందు అజయ్య, వారాల గణేష్, ఇసుగారి అరుణ్, వంజరి నాగభూషణం, కమలయ్యగారి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ఎనగండ్ల జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి రాధాకిషన్



విద్యార్థినితో మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి రాధాకిషన్

**కొల్చారం, ఫిబ్రవరి8 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఎనగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా విద్యాధికారి రాధాకిషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల సాధన, ప్రాక్టీస్ టెస్ట్‌లను పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అలాగే గత కొంత కాలంగా తరగతులకు గైర్హాజరైన విద్యార్థుల ఇండ్లను సందర్శించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేయగా రేపటి నుండి బడికి పంపుతామని తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో సుదర్శనమూర్తి, సీఎంవో సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణచార్యులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**-బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వంటేరు**

**గజ్వేల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి చెందిన మార్కండేయ కుమారుడు దావత్ నరేష్(40) అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి నరేష్ మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం అతని తండ్రి మార్కండేయను పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలిపారు. గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, కౌన్సిలర్ భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, హనుమంతరెడ్డి తదితరులు ఉన్నారు.

# బిఆర్‌ఎస్ కార్యకర్త కుటుంబాలకు ప్రమాద బీమా చెక్కు అందజేత

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):**
బిఆర్‌ఎస్ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా పార్టీ ఉంటుందని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిలు అన్నారు. గురువారం జగదేవ్‌పూర్ మండలకేంద్రానికి చెందిన రాగుల కిష్టయ్య గతకొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతిచెందగా అతనికి బిఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం ఉండగా అతని కుటుంబానికి రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ పార్టీలో లేనివిధంగా బిఆర్‌ఎస్ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి చేయూతనందించే సదుద్దేశ్యంతో మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ ప్రమాదబీమా సౌకర్యం కల్పించారన్నారు. దాదాపు గజ్వేల్ నియోజకవర్గంలోనే 325 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల చొప్పున చెక్కులు అందించి ఆ కుటుంబాలకు అండగా నిలిచిన ఘనత కెసిఆర్‌దే అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 60 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు రైతుల ఖాతాలలో రైతుబంధు డబ్బులు పూర్తిస్థాయిలో జమ చేయలేదని, పెన్షన్లు సరైన సమయంలో అందించలేదని అన్నారు. ఇప్పటి వరకు కొండపోచమ్మ సాగర్ నుండి హల్దీ వాగులోకి నీటిని విడుదల చేయలేదని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు మాని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేషంగౌడ్, జెడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు గుండా రంగారెడ్డి, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్, మండల ఫోరం అధ్యక్షుడు మాసూరి కావ్య దర్గయ్య, మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసి కొత్త కవిత శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఇక్బాల్, మాజీ ఉపసర్పంచ్ బింగి మల్లేశం,



ప్రమాదబీమా చెక్కు అందజేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి, చిట్టి దేవేందర్‌రెడ్డి

మాజీ సర్పంచ్‌లు యాదవరెడ్డి, చంద్రశేఖర్, కరుణాకర్, నాయకులు పాల్గొన్నారు.

**వర్గల్ మండలంలో...**

**వర్గల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):** బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా తాము అండగా ఉంటామని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. వర్గల్ మండలం దండుపల్లి గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్త టెంకంపేట నర్సింలు గతకొన్ని రోజుల క్రితం విద్యుత్‌షాక్‌తో మృతిచెందగా మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును మృతుని భార్య స్వరూపకు ప్రతాప్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, వారిని ఆదుకోవడానికి పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఎంపిపి లతా రమేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, జిల్లా యువజన అధ్యక్షుడు నాగరాజు, గ్రామ మాజీ సర్పంచ్ రాములు, ఏఎంసి మాజీ డైరెక్టర్ రాములు, గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేశం, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కన్నవారి కష్టాలను చూసి విద్యను ఇష్టంతో సాగించాలి

**-సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన హుస్నాబాద్ పోలీస్‌లు**

**హుస్నాబాద్, ఫిబ్రవరి8, ప్రభాతవార్త**
మాయమాటలతో మిమ్మల్ని మోసం చేసేలా నమ్మిస్తూ తమ పబ్బం గడుపుకునే మోసగాళ్ళ మాటలరు తావు ఇవ్వకుండ మీరు చదువుపై మమకారం పెంచుకుని మీ కన్నవారి కష్టాను గుర్తెచేసుకుంటూ కష్టమైన సరే ఇష్టంగా మీ విద్యను సాగించాలని హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్ విద్యార్లుకు మంచిమటాలను చెప్పారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో హుస్నాబాద్ బాలుర ఉన్నత పాఠశాలలో సైబర్‌నేరాలు, ఈవ్‌టీజింగ్, మానవఅక్రమరవాణా, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ తదితర క్యాక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలికల విషయంలో అప్రమత్తంగా ఉండాలని వారి రక్షణ విషయంలో పోలీస్‌శాఖ షీటీంలను ప్రవేశపెట్టి పత్యం వారి రక్షణకోపమే పనిచేస్తున్నాయని వివరించారు. ఈ సందర్భంగా పోలీస్‌శాఖలోని ఎస్ఐ శ్రీనివాస్, ఏఎస్ఐ మణెమ్మలు బాధ్యతల్లో ఉన్నారని వివరించారు. విద్య ఉంటే ఎక్కడైనా హాయిగా జీవనంపగించవచ్చని వారు సూచించారు. కార్యక్రమంలో సభ్యులు సదయ్య, స్వప్న, ప్రశాంతి, క్రిష్ణ, శవకుమార్ 8న్నారు.

**-ఏసిపి కార్యాలయంలో సమీక్ష నిర్వహణ .....**



.సైబర్‌నేరాలపట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న హుస్నాబాద్ పోలీసులు

హుస్నాబాద్ పోలీస్‌శాఖ పరిధిలోని హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల పరిధిలో పలు నేరాలకు సంబంధించిన పరిశోధన విషయంలో విచారణ వేగవంతం చేయాలని హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మండలాల వారిగా సమీక్షను నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్ పాల్గొన్నారు.

# రాష్ట్ర రైతాంగానికి సాగునీరు అందించిన ఘనత కెసిఆర్‌దే

**-వంటేరు ప్రతాప్‌రెడ్డి, చిట్టి దేవేందర్‌రెడ్డి**



జగదేవ్‌పూర్ పిఎసిఎస్‌లో మీసేవను ప్రారంభిస్తున్న దృశ్యం

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):**
బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సాగునీరు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌దే అని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో మీసేవ కేంద్రాన్ని, మండల పరిధిలోని అలిరాజపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు సేవా భవనంను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 70 సంవత్సరాల కాంగ్రెస్, బిజెపి పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని భూములు ఎడారులుగా దర్శనమిచ్చేవని, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి అనేక ప్రాజెక్టులు చేపట్టి సాగునీరు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేషంగౌడ్, జెడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు గుండా రంగారెడ్డి, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్, మండల ఫోరం అధ్యక్షుడు మాసూరి కావ్య దర్గయ్య, మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసి కొత్త కవిత శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఇక్బాల్, మాజీ ఉపసర్పంచ్ బింగి మల్లేశం, మాజీ సర్పంచ్‌లు యాదవరెడ్డి, చంద్రశేఖర్, కొంపల్లి కరుణాకర్, నాయకులు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ కాళ్ళు మీరు మొక్కలేదా..?

**-మాజీ మంత్రి హరీష్ సైన్యంపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు**
**-మైనంపల్లి సిద్దిపేటకు వస్తే మీకు అంత ఉలుకు ఎందుకు ?**

**ప్రభాతవార్తప్రతినిధి సిద్దిపేట**
కాంగ్రెస్‌నాయకులు మైనంపల్లి హన్మంతరావు సిద్దిపేటకు వస్తే మీకు ఎందుకు అంత ఉలుకని మీ కొంపలు ఏమైనా కూల్చారా అంటూ సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తుఇమామ్ తీవ్రస్థాయిలో హరీష్‌సేనపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన విలేఖులతో మాట్లాడుతూ హుటాహుటిన నిన్నటిరోజున పత్రికా సమావేశం నిర్వహించి లేనిపోని అభాసుపాలు చేఏ మాటలు మాట్లాడారని ఎత్తిపొడుస్తూ ఏనాడు మీ అగ్ర నాయకులు సోనియాగాంధీ కాళ్ళు పట్టుకుని మొక్కలేదా అని ప్రశ్నించారు. గత పదేళ్ళలో మీ హయాంలో ఆడబిడ్డలకు పదవులు కట్టబెడితే వారిని పాలన చేసుకోనిచ్చారా అంటూ ప్రశ్నిస్తూ వారి స్థానంలో వారి మొగుళ్ళు రాజ్యమేలారని మండిపడ్డారు. ఇప్పటికీ చెపుతున్నాము మేము పక్కాగా హరీష్‌రావుది గుండా రాజకీయమే చేస్తాడని ఘంటాపథంగా చెప్పారు. తాను చెపిపందే వేదం లనే రీతిన హరీష్‌రావు ప్రతిపక్షాలను బెదిరింపులకు గురి చేసి వారిని తమ పార్టీలో చేర్చుకోడవం నిజం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఏలడానికి కెసిఆర్‌కు సోనియాగాంధీ ఇచ్చిన బిక్షతోనే ముఖ్యమంత్రిగా వెలగబెట్టాడని వారు అన్నారు. వీరికి తోడు చెన్నూరు నాయకులు బాల్క సుమన్ తన నోటికి అడ్డుఅదుపు లేకుండా వాగుతున్నాడని దీంతోనే వారి బిఆర్‌ఎస్ రంగు ఏమిటనేది అర్థమవుతందని ఇమామ్ అన్నారు. బిఆర్‌ఎస్ నాయకులు నోర్లు పారేసుకుని తమ ఇష్టారాజ్యంగా మాట్లాడితే తాము ఇక సహించి ఊరుకోబోమరి వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల అధ్యక్షులు తప్పెట శంకర్, యువజన అధ్యక్షులు గయాజుద్దీన్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు రాశాద్, నిశాంత్, ఇమ్రాన్, వాజ్జు, గోపాల్‌క్రిష్ణారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు,



విలేఖరుల సమావేశ:లో మాట్లాడుతున్న కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తుఇమామ్

## బార్ అసోసియేషన్ మద్దతు కోరిన జగన్

**ఆమనగల్లు, ఫిబ్రవరి08, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ (ఎస్సీ రిజర్వ్‌డ్) నుంచి పోటీ చేయాలని ఆశిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ట్రైనింగ్ కోఆర్డినేటర్, ప్రముఖ న్యాయవాది మల్లేపల్లి జగన్ తమ ప్రయత్నాలను మరింత ముమ్మరం చేస్తున్నారు. పార్టీ పెద్దల తోపాటు ఇతర వర్గాల ప్రముఖులను కలుసుకుని జగన్ తన అభిలా షను వ్యక్తం చేస్తూ వారి మద్దతును కూడగట్టుకుంటున్నారు. అందు లో భాగంగానే గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా న్యాయశాఖ బార్ అసోషియేషన్ అధ్యక్షులు వి.రఘునాథ్‌రావు, కార్యదర్శి ఏ. పర్వ తరెడ్డిలతోపాటు ప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలుసుకుని వారి మద్దతు కోరారు. దీంతో వారు సంపూర్ణంగా మద్దతు ప్రకటించినట్లు జగన్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీఫారం తనకే దక్కుతుందన్న ధీమా ను జగన్ వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు స్వామినాథ్, జాయింట్ సెక్రటరీ జీవన్‌కుమార్, సభ్యులు కృష్ణ, శంకర్, భవాని బాయి, బోనాసి రామచందర్, శ్రీనివాస్, హర్షవర్ధన్‌రావు, రాజశేఖర్, రాధాకృష్ణ, లక్ష్మయ్య, వేణుగోపాల్, శ్రీనివాస్‌రెడ్డిలు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో షబే-ఏ-మేరాజ్ను

**ఆమనగల్లు, ఫిబ్రవరి08, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని జామ మసీదులో ముస్లీం సోదరులు బుధవారం రాత్రి ఇషా నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు. షబే-ఏ-మేరాజ్ను పురస్కరించుకుని భక్తిశ్ర ద్ధలతో సామూహికంగా ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ప్రత్యేక నఫీల్, జమాజులు నిర్వహిస్తూ ప్రత్యేక దువాలు, తహజ్జు నమాజ్‌ల తో ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. షబే-ఏ-మేరాజ్ను పర్వది నం వేళ రాత్రి నుండి ఉదయం వరకు జాగరణ చేసి ప్రార్థన లు చేశారు. మసీదు కమిటీ అధ్యక్షుడు సదర్ ఎండి మాసూమ్ నేతృ త్వంలో కావలసిన ఏర్పాట్లు చేశారు. ప్రార్థనలో పెద్దలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలు అందించిన వారికి సత్కారం

శామిర్‌పేట ఫిబ్రవరి8, ప్రభాతవార్త : ఫుడ్ ఆర్డరింగ్, డెలవరీ ప్లాట్‌ఫారమ్ జొమాటో ఇటీవల హైదరాబాద్‌లో తన డెలివరీ పార్టనర్స్ డే వేడుక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ డెలివరీ పార్ట్‌నర్స్ డేస్ కార్యక్రమంలో తన డెలివరీ భాగస్వాములు కంపెనీకి అందించిన అమూల్యమైన సహకారాన్ని గుర్తించి సత్కరించి, వారి కుటుంబాలకు ఆనందాన్ని అందించింది. ఈ అవార్డులను వివిధ కేటగిరీలలో ఉండగా, ప్రతి ఒక్కటీ అంకితమైన డెలివరీ భాగస్వాములు అద్భుతమైన విజయాలను గుర్తించి ప్రశంసలు అందజేశారు.

## ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు తీసుకుంటాం పోచారం మున్సిపల్ అధికారులు

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** నిబంధనలకు విరు ద్ధంగా ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లు విక్రయించిన ఎస్‌డీవీ వైన్స్ యాజ మాన్యంపై రెండు వేల రూపాయల జరిమానా విధించినట్లు పోచారం మున్సిపల్ అధికారులు తెలిపారు. ప్లాస్టిక్ నిషేధం అమ లుపై మున్సిపల్ అధికారులు గురువారం స్పెషల్ డ్రైవ్ నిర్వహిం చారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ సిబ్బంది అన్నోజి గూడలోని వైన్స్ షాపు తనిఖీ చేయగా ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు పెద్ద సంఖ్యలో పట్టుబడగా షాపు యాజమానిపై రెండు వేల రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. వ్యాపారస్తులు, దుకాణాదారులు ఎవరైనా ప్లాస్టిక్‌ను వాడొద్దని అట్టీ వారిపై కఠిన చర్యలు తీసుకోం టామని మున్సిపల్ సిబ్బంది పేర్కొన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ వాణి, సాయితేజ, గాంధారి అశోక్, నర్సింగ్, వినోద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోడ పత్రిక విడుదల

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో గురువారం దేశవ్యాప్త కార్మికుల సమ్మె గోడ పత్రికను బికెఎన్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16వ తేదిన దేశ వ్యాప్తంగ నిర్వహిస్తున్న సమ్మెను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైకరిని ఎండగటేందుకే సమ్మె నిర్వహిస్తున్నట్లు ఆయన పెర్కొన్నారు. ఈ సమ్మెలో అంగన్ వాడి, ఆశ, పంచాయితీ కార్మికులు పాల్గొనాలని ఆయన సూచించారు.

## జంతువుల సంరక్షణ కోసం అవగాహన

శామిర్‌పేట ఫిబ్రవరి8, ప్రభాతవార్త : జంతు సంరక్షణ నిపుణులతో కలిసి పెంపుడు జంతువుల నిరాశ్రయతకు సంబంధిత మార్స్ సంస్థ చేసిన అతి పెద్ద అంతర్జాతీయ అధ్యయనం ఫలితాలను విడుదల చేసింది. ప్రతి ష్టాత్మకమైన రీతిలో స్టేట్ ఆఫ్ పెట్ హూమ్‌లెస్‌నెస్ ప్రాజెక్టు అంటూ రూపొందించిన ఈ నివేదిక 20 మార్కెట్‌లలో పెంపుడు జంతువుల నిరాశ్రయత స్థాయిని అర్థం చేసుకోవడానికి మరియు పెంపుడు జంతువులు వీధుల్లో లేదా షెల్టర్‌లలో ఉండటానికి దోహదపడుతున్న అంశాలతో పాటుగా పెంపెడు జంతువుల అవసరాలను గురించి అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించింది.

## జిల్లా పరిషత్ చైర్మన్‌కు ఆహ్వాన పత్రిక అందజేత



జడ్పీ చైర్మన్ రోజాశర్మకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

**వర్గల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):**
ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో ఈనెల 14వ తేదీన నిర్వహించనున్న వసంత పంచమి (శ్రీపంచమి) మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను గురువారం ఆలయ కమిటీ సభ్యులు జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజా రాధాకృష్ణశర్మకు అందజేశారు. అలాగే జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధతో పాటు పలువురికి ఆహ్వాన పత్రికలను అందజేశారు. వసంత పంచమి వేడుకలకు తప్పకుండా హాజరుకావాలని వారు కోరారు.

## సిద్దిపేట పోలీసులకు తుపాకి కాల్పుల శిక్షణ



రాజ్‌గోపాల్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో సిద్దిపేట పోలీసులకు తుపాకుల శిక్షణ

**ప్రభాతవార్త ప్రతినిధి సిద్దిపేట**
సిద్దిపేట పోలీస్ అధికారులకు జిల్లాలోని అందరు పోలీస్ అధికారులకు తుపాకుల కాల్పుల శిక్షణ కార్యక్రమాన్ని నంగునూరు మండల పరిధిలోని రాజ్ గోపాల్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైరింగ్ శిక్షణలో భాగంగా 9ఎంఎం పిస్టల్, రివాల్వర్, ఎస్‌ఎల్‌ఆర్ తుపాకులతో శిక్షణను ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు డిసిపి అందె శ్రీనివాసరావుఏఆర్ అదనపు డిసిపి సుభాష్‌చంద్రబోస్, హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్, రమేష్, సురేందర్‌రెడ్డి, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, ఆర్‌ఎస్‌ఐలు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ శిక్షణ వారి నైపుణ్యాన్ని ఇనుమడింపచేస్తుందని వివరించారు.

## ముఖ్యమంత్రికి బాల్కసుమన్ క్షమాపణలు చెప్పాలంటూ దిష్టిబొమ్మ దగ్ధం



సిద్దిపేటలో బాల్కసుమన్ దిష్టిబొమ్మ దగ్ధం

**ప్రభాతవార్త ప్రతినిధి సిద్దిపేట**
తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చెన్నూరు బిఆర్‌ఎస్ నాయకులు బాల్కసుమన్ తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, కోఆర్డినేటర్ దాసరి రాజులు పాల్గొనగా సతీష్, రాకేష్, అనిల్‌రెడ్డి, సాయిచరణ్, భాను ప్రకాశ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ మాతా ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



నర్సాపూర్‌లో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్‌ను సన్మానిస్తున్న నర్సాపూర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు

**నర్సాపూర్, ఫిబ్రవరి 8. ప్రభాతవార్త:**
నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ధర్మశాల వద్ద నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వాసవీమాతా ఆలయ నిర్మాణ పనులను గురువారం నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో ఆ సంఘం సభ్యులుకలిసి నూతనంగా నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నకైన అశోక్‌గౌడ్ ను శాలూవాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో శ్రీ వాసవీమాతా ఆలయాన్ని నిర్మించడం నర్సాపూర్ పట్టణానికి ఒక కొత్త శోభ సంతరించుకుంటుందన్నారు. అ దేవిదంగా ఈ ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన అన్నారు. అంతేగాక నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 7 వ వార్డులో మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ పర్యటించి ఈ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనలును ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలోనర్సాపూర్ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు ఇమ్మడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మల్లేష్, ప్రసాద్, సోలేటి శేఖర్, నవీన్, వెంకన్న, ప్రవీణ్, నోముల సుధాకర్, శ్రీనివాస్ ల తో పాటు సంఘం సభ్యులు, బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి, కౌన్సిలర్ ఎరుకలి యాదగిరి, నాయకులు బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, ఆంజనేయులుగౌడ్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియజేసేందుకే గావ్‌చలో బస్తీచలో

**-నర్సాపూర్ బిజెపి మండల అధ్యక్షుడునీలి నాగేశ్**

**నర్సాపూర్, ఫిబ్రవరి 8. ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేసేందుకే ఈ గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నర్సాపూర్ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు నీలి నాగేశ్ అన్నారు. గురువారం బిజెపి మండల అధ్యక్షులు నీలి నాగేశ్ అధ్వర్యంలో నర్సాపూర్ మండల పరధిలోని ఇబ్రాహీంబాద్ గ్రామంలో గావ్ చలో బస్తీ చల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నీలి నాగేశ్ మాట్లాడుతూప్రదాన మంత్రి నరేంద్ర మోడి అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రదాన మంత్రి గరీబ్ కళ్యాణ్, అన్న యోజన, ప్రదాన మంత్రి ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, ఎస్సీ వర్గీకరణ, స్వచ్ఛబారత్, పిఎం కిసాన్ సమ్మాన్ నిధి, ముద్ర యోజన, వంటి తదితర సంక్షేమ పథకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించి క్లుప్తంగా వివరించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలోబిజెపి భూత్ అధ్యక్షులు రాజు, మొగులయ్య, మైనార్టీ మోర్చా లడ్డు, హరి,, వెంకటేశ్, మాణయ్య, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రాహీంబాద్ లో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న నీలి నాగేశ్ తదితరులు

